ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION


మంగళవారం 3-11-2026 పేజీలు : 16



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి తన కుమార్తె అంజలి రెడ్డి వివాహ రిసెప్షన్ కు ఆహ్వానించిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల .... డిసెంబర్ 5 న షర్మిల కూతురు అంజలి రెడ్డి -రఘు రామ్ రెడ్డి ల వివాహ రిసెప్షన్.

వరి ధాన్యం కానుగోలు కేంద్రాలను
సద్వినియోగం చేసుకొండి

➔ ఎమ్మెల్యే సునీతా రెడ్డి



8 పేజీలో...

బాలికపై వేధింపులు

➔ సోదరుడిపై రాయితో దాడి

➔ నిందితుడికి మూడేళ్ల జైలు: రూ.20 వేల జరిమానా

➔ మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

3 పేజీలో...

ఖేలో ఇండియా పోటీలకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన
శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చెయ్యాలి

➔ సీఎం రేవంత్ రెడ్డి

➔ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన అన్ని వనరులను ఖేలో ఇండియా 2026 పోటీలకు సైతం ఉపయోగించుకునేలా సమాంతరంగా ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్లు

– ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన అన్ని వనరులను ఖేలో ఇండియా 2026 పోటీలకు సైతం ఉపయోగించుకునేలా సమాంతరంగా ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్లు డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 8వ ఎడిషన్ క్రీడల పోటీల నిర్వహణ ఏర్పాట్లపై వీజ=ఽ=ణలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ పోటీలకు ఎక్కడా ఏర్పాట్లలో నాణ్యతా ప్రమాణాల లోపం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని



అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డిలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

10 పేజీలో...

ఎస్ఐఆర్-2026
ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా
పూర్తి చేయాలి

➔ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



8 పేజీలో...

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ సమరభేరి

➔ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలనుకునే ప్రతి ఒక్కరూ ఢిల్లీలో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ రాంలీలా మార్చ్‌లో పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఢిల్లీ చేరుకుని కాంగ్రెస్ సమరభేరిలో పాల్గొన్నారు.ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్‌తో కలిసి దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందు కు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఈ నందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నాగర్ కర్నూలు జిల్లా.(ఫోటో జర్నలిస్ట్) తెలకపల్లిమండల కేంద్రం శివారు ప్రాంతంలో సోమవారం ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, ఎస్సై రమేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి , మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ (30) గత నెల 25వ తేదీన అదృశ్యమయ్యాడు, తిరిగి సోమవారం గ్రామానికి చేరుకున్నాడు భార్య భర్తల మధ్య గొడవ చోటుచేసుకుంది ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురై శేఖర్ మండల కేంద్రం శివారు లో ఓ చెట్టుకు ఉరేసుకున్నాడు, భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వామ్మో కోతులు బాబోయ్ కోతులు
భూపాలపల్లిలో కోతుల బెడద



స్లాబ్ పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు- భయం గుప్పిట్లో ప్రజలు

భూపాలపల్లి, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి, 12వ వార్డు కు చెందిన చల్లూరుపల్లి లో కోతుల బెడద స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. కోతులను తరిమికొట్టే క్రమంలో, బోర్లకుంట లక్ష్మయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ ఇంటి పైకప్పు (స్లాబ్) పై నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఆయన కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి, బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తమ ప్రాంతంలో కోతుల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని,భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల బెడదను అరికట్టేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రాష్ట్రస్థాయి కరాటేలో కొడకండ్ల విద్యార్థుల పతకాల పంట
- ఆహిల్ తన్వీర్‌కు స్వర్ణం!
- ఒడిశా జాతీయ కరాటే టోర్నీకి ఎంపిక

గజ్వేల్, 02 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లోని గోషామహల్ చంద్రశేఖర్ ఆజాద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ప్రథమ తెలంగాణ స్టేట్ బుడోకాన్ కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ఆహిల్ తన్వీర్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా, కౌశిక్ ద్వితీయ స్థానం సాధించారు. లోహిత్, రిషితేజ్, రిత్విక్, హర్షిని తృతీయ స్థానాలు సాధించి పతకాలు అందుకున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డిసెంబర్‌లో ఒడిశాలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌కు ఎంపిక కావడం విశేషం. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై కేబీఐఎఫ్ చీఫ్ బి. పరమేష్, కోచ్ రమేష్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో మంచిర్యాల క్రీడాకారుల సత్తా
విజేతలను అభినందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు..

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 2 విజన్ ఆంధ్ర తేదీ 27-10-2026 వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించిన మంచిర్యాల క్రీడాకారులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అభినందించారు.ఈ సందర్భంగా డిసెంబర్ నెలలో రాజస్థాన్‌లో జరగనున్న ఆల్ ఇండియా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన డేనియల్, కమల్, ప్రదీప్, సాయిప్రభాస్, అఖిల్, అభిరామ్, సిర్కార్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి, జాతీయస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మంచిర్యాల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ త్వరలో జరగబోయే ఆల్ ఇండియా స్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఖర్చుల నిమిత్తం 50,000/- రూపాయల అందజేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. వారి ప్రతిభకు అండగా నిలుస్తూ.. క్రీడారంగ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,



కార్పొరేటర్లు ఎంబడి కుమార్ స్వామి, కాకుల వరలక్ష్మీ -యువరాజ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు..

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలి
- లోతొర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ నాయక్

జన్నారం, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) : గర్భిణులు , బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకో వాలని లోతొర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ నాయక్ సూచించారు. సోమవారంరోజున జన్నారం మండ లంలోని లోతొర్రె గిరిజన గ్రామ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు గు డ్లు, పప్పు తదితర పౌష్టికాహార సామగ్రిన శంకర్ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహా రం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మెరు గుపడుతుందని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహా ర లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని స ద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారు లను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించా లని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ కవిత చిన్నారులు గర్భిణీలు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని తిమ్మా పూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రం 1లో సైతం గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత రవి నాయక్ పాల్గొని పౌష్టికాహారం ప్రాధా న్యతను వివరించారు. ప్రభుత్వం అందించే గుడ్లు, పప్పు తదితర పోషక విలువలున్న ఆహార పదా ర్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జాడి సంజీవరాణి, ఆయా



మమత, గర్భిణులు, బాలిం తలు, చిన్నారులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ మందుల పంపిణీ
జిల్లావ్యాప్తంగా నవంబర్ 2 నుండి 7 వరకు ప్రత్యేక కార్యక్రమం

మహబూబ్‌నగర్ : పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పశుసంపద అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా నవంబర్ 2 నుండి 7 వరకు పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మూసాపేట మండలం పొల్కంపల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్ధక అధికారి స్వామి పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల సమస్య కారణంగా వాటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా పాల ఉత్పత్తి, ఎదుగుదల, పోషక విలువలను గ్రహించే సామర్థ్యం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. పశువులకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా వాటిని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు పశుపోషకులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో భాగంగా పశుపోషకులు పశువైద్య సిబ్బంది సూచనల మేరకు సరైన మోతాదులో నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు నట్టల నివారణ మందులు వేయించి పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంకటేశ్వరీ తదితరులు పాల్గొన్నారు



ఎన్‌హెచ్‌ఆర్‌ఏసీసీసీఐ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీరామ్ వెంకటేష్ నియామకం



భిక్కనూర్, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర): ఎన్‌హెచ్‌ఆర్‌ఏసీసీసీఐ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా భిక్కనూర్ కు చెందిన శ్రీరామ్ వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఆయనకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది.

ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సమాజంలో ఎక్కడైనా ప్రజలకు అన్యాయం జరిగినా, బాధితుల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారికి న్యాయం జరిగేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడం బలహీన వర్గాలకు అండగా నిలవడం బాధితులకు న్యాయం అందేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యాలని ఆయన వెల్లడించారు. సంస్థ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు.

మెదినీపూర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం..

గుర్తుతెలియని వ్యక్తి మృతి

-మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలి

కుకునూర్‌పల్లి, నవంబర్ 2, విజన్ ఆంధ్ర: సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మెదినీపూర్ చౌరస్తా సమీపంలో సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం సుమారు 5 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు నల్లటి ప్యాంటు, నీలం రంగు టీ షర్టు ల ధరించి ఉన్నాడు. అతని ఎడమ మరి చేతిపై పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు లేదా అతడిని గుర్తుపట్టిన వారు కుకునూరుపల్లి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం తెల్సిన వారు 8712667345, 8712667466, 8712667342 సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ముధోల్‌లో అక్రమ నిర్మాణాలపై నోటీసులు

- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

- ముధోల్ కార్యదర్శి అన్వర్ అలీ

ముధోల్, నవంబర్ 02: విజన్ ఆంధ్ర: ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా చేపడుతున్న భవన నిర్మాణాలపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. గ్రామపంచాయతీ నుంచి ముందస్తు అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపట్టరాదని టాపీ మేస్త్రీలకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ నిబంధనలపై వారికి అవగాహన కల్పించి, తగిన సూచనలు అందజేశారు.గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని సంబంధిత వారికి సూచించారు. కొత్తగా ఇళ్లు లేదా ఇతర భవనాలు నిర్మించాలనుకునే వారు ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ పరిధిలో



నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని కార్యదర్శి అన్వర్ అలీ సూచించారు. అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభించాలని, నిబంధనలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలికపై వేధింపులు..

- సోదరుడిపై రాయితో దాడి

- నిందితుడికి మూడేళ్ల జైలు: రూ.20 వేల జరిమానా

- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్, నవంబర్ 2:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా, ఆమె సోదరుడిపై రాయితో దాడి చేసిన కేసులో గొల్ల మధు (25) అనే వ్యక్తికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 20 వేల జరిమానా విధిస్తూ మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ వివరాలను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ వెల్లడించారు.

నవంబర్ 2024లో 16 సంవత్సరాల బాలిక ఐకేపీ సెంటర్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా మధు ఆమె చేయి పట్టుకుని లాగి, తనను ప్రేమించాలని చెబుతూ అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక గట్టిగా కేకలు వేయడంతో ఆమెను వదిలిపెట్టాడు. ఈ విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులకు తెలియజేయగా, ఆమె సోదరుడు మధును ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహించిన మధు రాయితో అతడి తలపై దాడి చేయడంతో గాయాలయ్యాయి.

ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంకరంపేట



ఆర్ ఎస్ఐ ఎ. నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు. విచారణ సందర్భంగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. శుభవల్లి నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగారా శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఎసై నారాయణ, పీపీ బాలయ్య, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ బి. విఠల్, కానిస్టేబుల్ జి. కృష్ణ గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శ్రీధర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు. మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు.

బాల్కొండలో డబుల్ బెడ్ రూముల బాగోతాలు

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నవంబర్ 02:– నిజామాబాదు జిల్లా బాల్కొండలో సెప్టెంబర్ 30 న రెండవ విడత డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలో స్థానికులకు కాకుండా మహారాష్ట్ర మరియు తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన వారికి డబల్ బెడ్ రూములు ఇచ్చారని ఆరోపిస్తూ (20) అర్హులైన నీతుపెదలు కలసి ఇల్లు ఉండి ఆర్థికంగా బాగుండి వ్యవసాయ భూములు కలిగి డబల్ బెడ్ రూములు పొందిన " అనర్హుల జాబితాను " సోమవారం రోజున ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కు

సమర్పించగా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.సెప్టెంబర్ 30 న స్థానిక నాయకులు గ్రామ పంచాయతీ లో కూర్చుండి డబుల్ బెడ్ రూముల లబ్ధి దారుల ఎంపిక అంటూ మహారాష్ట్ర మరియు తెలంగాణలోని ఇతర జిల్లాల నుండి వలస వచ్చిన వారి పేర్లు సిద్ధం చేసిన జాబితాలో లబ్ధి దారుల పేర్లు బయటకు వచ్చాయి.బాల్కొండ లో మొదటి మరియు రెండవ విడుత డబల్ బెడ్ రూముల జాబితాను గత మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి మండల ప్రజా పరిషత్ అధికారి సిద్ధం చేసి అదే జాబితాను జిల్లా హోసింగ్ అధికారులకు పంపగా దాన్నే ఆమోదిస్తూ తిరిగి మండల ప్రజా పరిషత్ అధికారికి అందజేశారు.ఇదే జాబితాలో ఇతర ప్రాంతాల వారు బాల్కొండ కు వచ్చి స్వంత ఇల్లు నిర్మాణం చేసుకొన్నారు.రెండో విడత డబల్ బెడ్ రూముల లబ్ధి దారులను గుర్తించేశేదుకు అధికారులు వస్తున్నరని మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలుసుకొని హుటా హుటీన స్వంత ఇల్లను ఖాళీ చేసి బాల్కొండ లోనే వేరే వీధుల్లో కిరాయిగ ఉండి తాము కొన్ని ఏళ్లుగా కిరాయిగా ఉంటున్నా మని తమకు ఇల్లు లేదని విచారణ నిమిత్తం వచ్చిన అధికారులకు బాల్కొండ గ్రామ పంచాయతి మాజీ కార్యదర్శి మధ్య వర్తిగా చేసుకొని " ఆశీ మాశీయ్యా " సమర్పించుకొని డబల్ బెడ్ రూములకు అర్హులు అనే జాబితాను హౌసింగ్ బోర్డ్ నియమ నిబంధనల ప్రకారం " ఆన్లైన్ నంబర్లను " కేటాయింపులు చేసు కున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దీంతో రెండో విడుత డబల్ బెడ్ రూములు ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన వారికే వచ్చాయని బాల్కొండ ప్రజలు ఆరోపిస్తున్నారు.విచిత్ర విషయంకూడా వేలుగులోకి వచ్చింది. బాల్కొండ లో స్థానికులకు ఇంటి నంబర్లు ఇచ్చి,వీరికి ఇల్లు ఉంది అని ధ్రువీకరించి "ఆన్లైన్ నంబర్లు ఇవ్వకుండ " చేసారు.ఇలా మరి కొందరికి ఇంటి నంబర్ లేకుండా ఆన్లైన్ నెంబర్లు ఇచ్చి వదిలేశారు.బాల్కొండ లో విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు డబల్ బెడ్ రూములకు అర్హులు అనే జాబితాను తైయారు చేయడం వల్ల స్థానిక బాల్కొండ గ్రామ వాసులకు మొదటి మరియు రెండవ విడత డబల్ బెడ్ రూమ్ లకు అర్హులు కాకుండా పోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ పై వ్యవహారంలో గత మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి మండల ప్రజా పరిషత్ అధికారి ఆన్లైన్ నంబర్లు కేటాయించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు " ఆశీ మాశీయ్యా " రూపంలో పర్సంటేజ్ ల వారిదిగా ఎంత ముడుపులు ముట్టా యనేది స్పష్టం అవుతుందని ప్రజలు గుస గుస లాడు తున్నారు. పైగా ప్రజా పాలనలో డబల్ బెడ్ రూముల కోసం దరఖాస్తూ చేసుకొన్నా వారి జాభితాను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆన్లైన్ నెంబర్ వ్యవహారంలో ఎంత అవినీతి జరిగిందో స్పష్టశీ అవుతుంది.

తహసీల్దార్ కు ఏ సంబంధం లేదు

బాల్కొండలో సెప్టెంబర్ 30 న రెండవ విడత డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల లక్కీ డ్రా ఎంపికలో తహసీల్దార్ కు ఏ సంబంధం లేదని గత మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి మండల ప్రజా పరిషత్ అధికారి ఆన్లైన్ నంబర్లు కేటాయించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు డబల్ బెడ్ రూమ్ జాబితా తయారుచేసిన జాబితానే మండల అభివృద్ధి అధికారి బాల్కొండ తహసీల్దార్ కు అందజేయడం జరిగిందనే విషయం ప్రజనీకానికి తెలుసు.

ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దు

బాల్కొండ లో రెండవ విడత డబల్ బెడ్ రూమ్ లబ్ధి దారుల్ని మా వల్లనే మీకు డబల్ బెడ్ రూములు వచ్చాయని కొందరు నాయకులు వేదిస్తున్నట్లు గ్రామంలోని ప్రజలు అనుకొంటు న్నారు.పైగా లబ్ధి దారులతో నాయకుల మధ్య మొదట ఒప్పందం ప్రకారం 75 వేలు మొదటి కిస్తీగ,బెడ్ రూము కేటాయించిన తర్వాత మీగత చివరి కిస్తిగా 75 వేలు డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ లబ్ధి దారుల్ని అదే నాయకులు వేదిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై రహస్య విచారణ చేస్తే ఆ నాయకుల పేర్లు బయటికి వస్తాయని ప్రజలు అనుకొంటున్నారు.

అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35 లక్షలతో గోశాల నిర్మాణం



మద్నాపూర్‌లో గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నవంబర్ :02:విజన్ ఆంధ్ర : మద్నాపూర్: మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకాలోని మద్నాపూర్ గ్రామంలో గంగేశ్వర్ మహారాజ్ ఆశ్రమంలో అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35 లక్షల సొంత నిధులతో నిర్మించిన గోశాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా గంగేశ్వర్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గోసంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, గోవులను పెంచడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35 లక్షల సొంత నిధులతో గోశాలను నిర్మించడం అభినందనీయమని తెలిపారు. గోవుల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ మహారాజులు, మున్సిపల్ చైర్మన్ తుమ్ముల దత్తాత్రి, నాయకులు చక్రధర్ పటేల్, వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో గ్రామ పంచాయతీకి కుర్చీలు, స్టీల్ బ్యాంక్ అందజేత


- ఎల్లాయగూడ అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం ముందడుగు



కుకునూరుపల్లి, నవంబర్ 02,విజన్ ఆంధ్ర : గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎల్లాయగూడ గ్రామ పంచాయతీ పాలకవర్గం ముందడుగు వేసింది. సోమవారం సర్పంచ్ సున్నం సుదర్శన్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం పాలకవర్గ సభ్యులందరూ తమ సొంత ఖర్చులతో గ్రామ పంచాయతీకి 20 కుర్చీలు కొనుగోలు చేసి అందజేశారు. అలాగే గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో గ్రామ పంచాయతీకి స్టీల్ బ్యాంక్‌ను కొనుగోలు చేసి అందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ సున్నం సుదర్శన్, వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాసపాక జానీ, వార్డు సభ్యులు ముత్తయ్య, ప్రవీణ్, కర్ణాకర్, మహేశ్వరి, కనుకమ్మ, అనూష, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామస్తులు లక్ష్మణ్, అశోక్, యాదగిరి, నర్సింలు పాల్గొన్నారు.


గజ్వేల్ నియోజకవర్గాన్ని తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- వరి, పత్తి పంటలకు ఎకరానికి రూ. 30,000 నష్టపరిహారం చెల్లించాలి
- రైతులను ఆదుకోకుంటే రాజీవ్ రహదారి బిగ్బంధం, కలెక్టరేట్ ముట్టడి తప్పదు
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 02 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ నియోజకవర్గంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ, కరువు పరిస్థితుల దృష్ట్యా నియోజకవర్గాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30,000 చొప్పున పరిహారం అందించాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థత తెచ్చిన “కృత్రిమ కరువు” అని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ద్వారా కాల్వలు, చెరువులు నింపి ఎండాకాలంలోనూ పుష్కలంగా సాగునీరు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోయకుండా, విద్యుత్ సరఫరా సరిగా ఇవ్వక పంటలను ఎండబెట్టి రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు గజ్వేల్ రూరల్, జగదేవ్‌పూర్, కుకునూరుపల్లి, కొండపాక మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. ఎండిపోయిన వరి, పత్తి పంటలకు ఎకరానికి రూ. 30,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందించాలన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అన్నదాతలకు భరోసా కల్పించి ఆత్మహత్యలను నివారించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయని పక్షంలో వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తామని, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్కన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 2 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అక్కన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్కన్నపేట మండలం మెట్ట ప్రాంతమని దశాబ్దాలుగా కరువు కాటకాలతో రైతాంగం తీవ్ర నష్టపోతున్నారన్నారు.ఈ సంవత్సరం కూడా ఎల్ నీనో ప్రభావంతో సాగునీటికి త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాయని, అక్కన్నపేట మండలంలో కూడా 20 శాతం పంటలు సాగు చేయలేదని,భూగర్భ జలాలు అడుగంటి పోయాయని కరెంటు సరిగా అందించకపోవడంతో ఉన్న పంటలు కూడా పండలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్ర కరువు నేలకొన్నదని అన్నారు. మంత్రి పొన్నం పట్టించుకోకపోవడం వల్లనే అక్కన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని ఆరోపించారు.ఈ ప్రాంత రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా కరువు మండలంలో ప్రకటించి రైతులను ఆదుకోవాలని, ప్రతి ఎకరానికి 50వేల రూపాయల చొప్పున అందించాలని రైతు కూలీలను కూడా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మి, మాజీ జెడ్పిటిసిలు భూక్యా మంగ,మాలోతు భీలు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కాశబోయిన సాంబరాజు,భూక్యా రాజు నాయక్,యాన శ్రీనివాస్,సూరంపల్లి పరుశరామ్,సర్పంచ్ లు,భూక్యా కృష్ణ నాయక్, బొడ్డు ఈశ్వర్,సులోచనదేవందర్ నాయక్,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

బీజేపీ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రెవెన్యూ మరియు మునిసిపల్ మరియు ఇరిగేషన్ శాఖ అధికారుల సమన్వయంతో కొత్తచెరువు యందు అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని కోరుతూ,కొత్తపల్లి టు హుస్నాబాద్ ఫోర్ లైన్ రహదారి హుస్నాబాద్ శివారు సబ్ స్టేషన్ ప్రక్కనగల 946 సర్వే నంబర్ నుండి బీటి రోడ్డు మధ్య నుండి సెంటర్ పాయింట్ తీసుకొని అటు ఇటు హద్దులు నిర్ణయించాలని అలాగే బౌండరీలు పాతాలని అలాగే నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద శాతం సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అక్కన్నపేట మరియు హుస్నాబాద్ మండలాల యందు ప్రక్కదారి పట్టించిన నిబంధనలు పాటించని అధికారులపై చర్యలతో పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పర్యటించి జిల్లా కలెక్టర్ కు రనివేదిక పంపించాలని నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా పంపిణి చేసిన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా జనగామ శ్రీనివాస్

కుకునూరుపల్లి, నవంబర్ 02,విజన్ ఆంధ్ర : సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గజ్వేల్ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా కుకునూర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన జనగామ శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరిటాల రవికుమార్ గౌడ్ చేతుల మీదుగా నియమక పత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనగామ శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కార్మికుల ఐక్యత, హక్కుల సాధన వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన శ్రీనివాస్‌కు సంఘం నాయకులు, పలువురు అభినందనలు తెలిపారు.

పెద్దమల్లారెడ్డి పాఠశాలలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం

-ఎఫ్ఎల్ఎన్, మిడ్‌లైన్, ఎస్ఏ-1 తదితర విద్యా అంశాలపై చర్చ

భిక్కనూర్ నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో సోమవారం ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, మిడ్‌లైన్ పరీక్ష, సమ్మేటివ్ అసెస్‌మెంట్--1 (ఎస్ ఏ --1) తదితర విద్యా సంబంధిత అంశాల పై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా భిక్కనూర్ మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి ప్రసూన దేవి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులు సమష్టి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆర్పీలు డి. స్వామి, ప్రమోద్ విద్యా సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు ఈశ్వర్, నత్యనారాయణ, మహేందర్‌తో పాటు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి: కలెక్టర్‌కు జనసేన వినతి



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా విద్యాశాఖలో చోటుచేసుకుంటున్న విధులకు గైర్హాజరు, తప్పుడు బిల్లులు, నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చుంచు రాజకిరణ్ గారి ఆదేశాల మేరకు జనసేన నాయకులు ఆవుల సాగర్, పిట్టల సుధాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని పలు మండలాల్లో MIS కో-ఆర్డినేటర్లు, జజూలు,MIS లు, మెసెంజర్ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకుండానే నిబంధనలకు విరుద్ధంగా నెలనెలా వేతనాలు డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాల్సిన ఔట్‌సోర్సింగ్ (xజున్రా) ఉపాధ్యాయులు విధులను గాలికొదిలేసి ఇతర వ్యక్తిగత పనుల్లో నిమగ్నమవుతున్నారని మండిపడ్డారు.

బాధ్యతాయుతమైన సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఓవైపు దివ్యాంగ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతుండగా, మరోవైపు అర్హులైన వేలాది మంది నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులను కాజేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికారులపై, విధులకు ఎగనామం పెడుతున్న సిబ్బందిపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

ఢిల్లీ లో ఓటు బచావో.... దేశ్ బచావో ర్యాలీలో రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

- ర్యాలీలో పాల్గొన్న పీసీసీ మెంబెర్ మున్నూరు కిషన్,మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు



మెదక్ /రేగోడ్ నవంబర్ 02(విజన్ ఆంధ్ర): ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ర్యాలీ కి ఆదివారం హాజరైన రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మెంబెర్ మున్నూరు కిషన్,మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు పాల్గొన్నారు.ఢిల్లీ లోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానం లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వం లోని 'ఇండియా' కూటమి ఆధ్వర్యం లో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ తో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గం రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి మెంబెర్ మున్నూరు కిషన్,మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు హాజరయ్యారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపిస్తూ,ఎన్నికల వ్యవస్థ పారదర్శకత ను కాపాడాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం లో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో పాటు ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల జాతీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు,విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాలోని 1,108 పాఠశాలల్లో ఎల్‌నినోపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని 1,108 ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఉదయం ప్రార్థనా సమయంలో ఎల్‌నినో ప్రభావాలు, వాతావరణ మార్పులు, వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత పెరగడం, వర్షపాతంలో మార్పులు, నీటి కొరత వంటి పరిస్థితుల గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం, తగినంత నీరు తాగడం, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో మండల విద్యాశాఖ అధికారుల నమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకొని విద్యార్థులకు



ఎల్‌నినో ప్రభావాలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి రాజాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, ఉదయం ప్రార్థనా సమయంలో విద్యార్థులతో మాట్లాడి ఎల్‌నినో ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, వాతావరణ మార్పులపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ విద్యార్థులకు ఎల్‌నినో ప్రభావాలు, వాటిని ఎదుర్కొనేందుకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ద్వారా ఈ అవగాహనను వారి కుటుంబాలకు, సమాజానికి విస్తరింపజేయాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

ఖేలో ఇండియా (కబడ్డీ) క్రీడా పోటీల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సమీక్ష

మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న ఖేలో ఇండియా (కబడ్డీ) క్రీడా పోటీల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ డి. మధుసూధన్ నాయక్, ఐ.ఏ.ఎస్., సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (ణ=ూా), జిల్లా సంక్షేమ అధికారులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (=ుదీ), జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (ణ్ూూా), అసిస్టెంట్ ఇంజనీర్ (విద్యుత్) పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన వేదిక, మౌలిక సదుపాయాలు, విద్యుత్, భద్రత మరియు ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. క్రీడా పోటీలు సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. క్రీడాకారులు మరియు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు.

రేగోడ్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని ప్రజావాణిలో తహసీల్దార్,ఎంపీడీఓ కు వినతి పత్రం



మెదక్ /రేగోడ్ నవంబర్ 02(విజన్ ఆంధ్ర): మెదక్ జిల్లాలోని రేగోడ్ మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని ప్రజావాణిలో రేగోడ్ మండల తహసీల్దార్ దత్తు రెడ్డి ,ఎంపీడీఓ శ్రీనివాస్ లకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో సోమవారం రేగోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ తరపున మండల అధ్యక్షులు బుచ్చయ్య, కార్యదర్శి సుంకే రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుచ్చయ్య మాట్లాడుతూ ఎల్ నినో తో వర్షాపాతాం తక్కువ ఉన్నందున రైతులకు చాలా నష్టం జరిగిందని వారికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి, రేగోడ్ మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని ప్రభుత్వంనికి డిమాండ్ చేస్తూ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.అందోల్ నియోజకవర్గం రైతులు కష్టాల్లో ఉన్నందున ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ శ్రేణులను ద్వారా ప్రభుత్వనికి వినతులు ఇవ్వాలని పిలుపునిచ్చారు.అనంతరం మెదక్ ప్రజావాణిలో కూడా రేగోడు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటన చేయాలని రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ తరపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్,పార్టీ ఉపాధ్యక్షులు గొల్ల గోపాల కృష్ణ,సర్పంచ్ అమర్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు రవీందర్,నర్సింలు,ఏయంసి మాజీ డైరెక్టర్ భూం రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,గ్రామ అధ్యక్షులు సుభాష్,సీనియర్ నాయకులు వీరా రెడ్డి,కిష్టయ్య,పాండు నాయక్, మండల పార్టీ యువ నాయకులు అమర్ గురునాథ్ రెడ్డి, రఘునాథ్,నర్సింగ్ రావు,నాగరాజు,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

ప్రజావాణికి 99 పిర్యాదుల స్వీకరణ

మహబూబ్ నగర్: ప్రజావాణిలో అర్జిదారుల నుండి అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని, అలాగే పెండింగ్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, వచ్చే ప్రజావాణి నాటికి అన్ని పెండింగ్ దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను అదనపు కలెక్టర్ సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 99 వినతులను అధికారులు స్వీకరించారు.

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం

ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ప్రజావాణికి అధికారులు సమయపాలన పాటించాలని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో ప్రజావాణికి గైర్హాజరు కావద్దని అన్నారు. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష.

జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా స్థాయి అధికారుల వద్ద మొత్తం 253 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నవి 121 ఉన్నాయని తెలిపారు. ఆర్.డి.ఓ, తహసీల్దార్ల వద్ద 300 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 174 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాకుండా ఉన్నాయని వెల్లడించారు. ఎంపీడీఓల వద్ద 18 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో తొమ్మిది 30 రోజులు దాటినవిగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇతర మండల స్థాయి శాఖల అధికారుల వద్ద 127 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 95 దరఖాస్తులు 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల పరిధిలో 92 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 60 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాలేదని చెప్పారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఇప్పటికే పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ పరిధిలో లేని సమస్యలపై సంబంధిత శాఖలకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ జారీ చేయాలని సూచించారు. వచ్చే ప్రజావాణి నాటికి పెండింగ్ దరఖాస్తుల సంఖ్య '0' కు తీసుకురావాలని ఆదేశించారు.

వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, కౌంటర్ అఫిడవిట్లు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన కేసుల్లో ఆయా శాఖల అధికారులు సమయానికి అవసరమైన సమాచారాన్ని అందించి, కౌంటర్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖలవారీగా, మండలాలవారీగా కోర్టు కేసుల వివరాలను సేకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు.

మండల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ

మండల స్థాయి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలను సందర్శించి, ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు, శాఖలవారీ లక్ష్యాల అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను విభజించుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీరు, పశువులకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు, ఫామ్ పొండ్లు, నీటి కుంటలు, యుద్ధ ప్రాతిపదికన నిర్మించి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు పచ్చిమేత పెంపకానికి ప్రోత్సాహకం అందించే పథకంపై పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఇప్పటికే మంజూరైన పనులను కూడా వేగవంతం చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎం.పి.డి.ఓలను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పంపించడంతో సరిపెట్టకుండా, మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

మురసు తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మధుసూదన్ నాయక్ సూచించారు.

ముఖ్యంగా మురుసు తుఫాను కారణంగా జిల్లాలోని రైతుల పంట పొలాలు నష్టపోయే అవకాశం ఉన్నందున, నవంబర్ 3, 4 తేదీలలో రైతులు ఎటువంటి పంట కోతలు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించాలని అన్నారు. ఇప్పటికే కోతలు పూర్తయిన పంటలను ఎత్తైన, నీళ్లు నిలువ ఉండని ప్రదేశంలో టార్పాలిన్ కవర్లతో కప్పి సురక్షితంగా ఉంచుకోవాలని అన్నారు. తుఫాన్ వల్ల భీకర గాలులు , పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు చెట్ల కింద, కరెంటు స్తంభాల వద్ద ఉండకూడదని రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలి: రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి. హరిప్రియ.

అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి. హరిప్రియ మాట్లాడుతూ, జిల్లా లోని అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని మొత్తం 78 శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని కోరగా, ఇప్పటివరకు 36 శాఖల నుంచి మాత్రమే ధ్రువీకరణ సమాచారం అందిందని, మరో 42 శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లోని సిబ్బంది వివరాలు, ఖాళీల స్థితిగతులు, రోస్టర్ పాయింట్లను సరిచూసుకుని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్చార్జి డి. పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్క కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి పట్టభద్రుల ఓటును నమోదు చేయించాలి

నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 2,ప్రస్తుత సమయంలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ప్రజా(ప్రతినిధులు పట్ట భద్రులందరినీ ఓటు నమోదు చేయించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండ పర్వతాలు పిలుపి చ్చారు, సోమవారం తెలకపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు మాట్లాడారు, డిగ్రీలు చదివిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని వచ్చే సంవత్సరం మార్చి నెలలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని ఓటు వేయాలని కోరారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు, విద్యుత్ సమస్యతో ఇబ్బందులు తలెత్తకుండా రైతులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పెద్దపల్లిలో విద్యుత్ ఉపకేంద్రాన్ని మంజూరు చేశారని పర్వతాలు తెలిపారు , పర్వతాపూర్ గ్రామంలో కూడా విద్యుత్ ఉప కేంద్రాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్టు చెప్పారు సర్పంచులు కొమ్ము చంద్రశేఖర్ , స్వామి,ఉప సర్పంచ్ బాల గౌడ్, రవీందర్ రెడ్డి,నాయకులు ఆర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓ నిరంజన్‌కు ఘన సన్మానం



నవంబర్ 2 విజన్ ఆంధ్ర : ఉట్నూర్ మండల నూతన మండల విద్యాధికారి (ఎంఈఓ)గా నిరంజన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం ఉట్నూర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో న్యూ నలందా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ వసంత్ రావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమం లో సీ ఆర్ పి నరేష్, మండల కో ఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ కౌన్సిలర్ సడక్ వినోద్ పుస్తకాల పంపిణీ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణ మున్సిపల్ కేంద్రంలో 35 అంగన్వాడి కేంద్రాం ల్లోని బడి పిల్లలకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్ సడక్ వినోద్ గారి చేతుల మీదుగా పిల్లలకు పుస్తకాలు పంపిణీ. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. శీను ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అంగన్వాడి సి డి పో స్వర్ణలత గారు అంగన్వాడి టీచర్ పద్మ, విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



రేగోడులో మండల ప్రజా పరిషత్ లో సర్వసభ్య సమావేశం

- రేగోడును కరువు మండలంగా ప్రకటించాలని ఏక తీర్మానం చేయండి

- దోసపల్లి సర్పంచ్ అమర్ సింహా రెడ్డి



మెదక్/రేగోడు నవంబర్ 02(విజన్ ఆంధ్ర) మెదక్ జిల్లా రేగోడు మండల ప్రజా పరిషత్ లో సర్వ సభ్య సమావేశం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు సర్పంచులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై సర్పంచ్లు అధికారుల సభ దృష్టికి తీసుకువెళ్లారు కొందరు అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు.దోసపల్లి సర్పంచ్ మాట్లాడుతూ రేగోడు మండలం కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించక పోవడానికి కారణం ముమ్మాటికీ ప్రభుత్వ రెవిన్యూ,వ్యవసాయం శాఖల సమన్వయ లోపం వలన అని అన్నారు.రేగోడు మండలంలో వర్షాలు సరిగ్గా పడలేదని ఏ రైతులను అడిగా తెలుస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిఏక తీర్మానం చేసి పంపడం ద్వారా రేగోడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అన్నారు. సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చిన కూడా పరిష్కారం కావడంలేదు అని తన బాధను వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి సకాలంలో బిల్లులు అందించాలని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి బడ్జెట్ పెంచాలని, గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.రెవెన్యూ కీ సంబందించి 22ఏ జాబితాలో దోసపల్లి గ్రామానికి సంబందించిన వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ దత్తు రెడ్డి ని కోరారు. పెద్ద తండా సర్పంచ్ సంగ్య నాయక్ మాట్లాడుతూ రేకుల షెడ్ లలో నివసించే నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. కొండాపూర్ సర్పంచ్ గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు, తన సొంత ఇంటి స్థలం వేరే వారిపైన పట్ట మార్పు జరిగిందని దాని సవరించి తనకు న్యాయం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో తాసిల్దార్ దత్తు రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు శ్వేత,మిషన్ భగీరథ డిఈఈ లు నరేష్, బాలకృష్ణ,విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి, ఎంఈఓ గురునాథ్,వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు.

ఆర్మూర్ లో కోతుల బెడద నివారణకు ఆమ్ ఆద్మీ పార్టీ వినతి పత్రం



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) : ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి సయ్యద్ అవేజ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గారికి పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న కోతుల సమస్యపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ అవేజ్ మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరుగు తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా. చిన్నారులు మహిళలపై కోతులు దాడులకు పాల్పడుతూ భయంతోనాలకు గురవుతున్నారని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వ్యాపారులకు కూడా ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ప్రజల ప్రక్షాళ మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారు కోతల బెడదను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రజాక్ బీసీ. ఓబీసీ అధ్యక్షులు. దొండి హంస రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

వాసవి కన్స్ట్రక్షన్స్ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- ఆకుల సతీష్

- హైకోర్టు ఆదేశాలున్నా చర్యల్లో జాప్యం ఎందుకు?

- బాచుపల్లి సాయినగర్‌లో ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

- కొంపల్లి ఆర్మీ భూముల సర్వే నివేదికను వెంటనే అందించాలి



కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): చెరువులు, ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు పలు ఫిర్యాదులు అందజేశారు. బాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో వాసవి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన 8, 9వ బ్లాకుల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, హైడ్రా అధికారులు జాప్యం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివాదాస్పద హెచ్ఎండీఏ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని నిర్మాణ పనులు తిరిగి కొనసాగుతున్నాయనే ఆరోపణలపైనా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జాయింట్ సర్వే నిర్వహించాలని హైడ్రా అధికారులు ఏప్రిల్‌లో సంబంధిత శాఖలకు లేఖలు రాసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేకపోవడంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

బాచుపల్లి సాయినగర్‌లోని సర్వే నంబర్ 186లో సుమారు 11 గుంటల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించారని, ఆ స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పరిరక్షించాలని కోరారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ స్థలాన్ని కమ్యూనిటీ అవసరాలకు కేటాయించాలని మరో ఫిర్యాదు సమర్పించారు.

ఆర్మీ భూముల సర్వే నివేదిక ఎక్కడ?

కొంపల్లి సర్వే నంబర్ 100లోని ఆర్మీ భూముల ఆక్రమణ ఆరోపణలపై నిర్వహించిన సర్వే నివేదికను ఇప్పటివరకు అందించకపోవడంపై విచారణ జరిపించాలని కోరారు. సర్వే నివేదికను వెంటనే అందజేయడంతో పాటు ఆక్రమణలు ఉన్నట్లు తేలితే ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తుల పరిరక్షణ ప్రభుత్వ శాఖల బాధ్యత అని, అధికారులు నిర్లక్ష్యం వీడి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవ రావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా మాచిడి జగన్నాథం గౌడ్ ఎన్నిక

భూపాలపల్లి నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా మాచిడి జగన్నాథం గౌడును ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేశం గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాల రాములు గారు నియమించడం జరిగింది. భూపాలపల్లి తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు ధన్యవాదములు తెలియజేస్తూ ఈ యొక్క సంఘం సభ్యులను కలుపుకొని సంఘం బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని మార్చిడి జగన్నాథం గౌడ్ అన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ నగేష్



మెదక్, నవంబర్ 2:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 25 ,ఇందిరమ్మ ఇండ్లు 12 ,పెన్షన్ 01,ఇతర 24 మొత్తం 62 అందాయన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

– ఎమ్మెల్యే సునీతా రెడ్డి

మెదక్, నర్సాపూర్, నవంబర్ 2:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం నాడు నర్సాపూర్ మండలంలోని కాగజ్ మద్దూర్, పెద్ద చింతకుంట, కాజీపేట, నర్సాపూర్ లోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనోహర బాద్ టో పాటు నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.కరువు మండలాలుగా గుర్తిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి దళారులు వచ్చి ఎక్కువ ధరకు వరి ధన్యన్ని కొనుగోలు చేస్తున్నారని అదే ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ లక్ష్మి, పీ ఏ సి ఎస్ చైర్మన్ రాజు యాదవ్, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర శేకర్, కాజీపేట సర్పంచ్ యాదగౌడ్, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, నాయకులు రాజిరెడ్డి, జిల్లా రైతు నాయకులు మిర్యాల చంద్ర శేకర్ గుప్తా, సిబ్బంది వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలి

- అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశాలు

- ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 116 ఫిర్యాదులు



రంగారెడ్డి, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 116 ఫిర్యాదులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 67 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 49 ఫిర్యాదులు అందాయి. మొత్తం 116 అర్జీలు స్వీకరించిన అధికారులు వాటిని సంబంధిత శాఖలకు పంపించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మెదక్, నవంబర్ 2:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్-2026 ప్రక్రియ పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్క అర్హులైన ఓటరు పేరు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఓటరు నుంచి వచ్చిన అభ్యంతరాలు, వివరణలు, సమర్పించిన పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, ఫారం-7 ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం-8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటరు వివరాల సవరణలు తదితర దరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఓటర్ల జాబితాలో పేరు చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన నోటీసులు, నోటీసుల అందజేత వివరాలు, విచారణ నివేదికలు, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉండేలా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం స్పందించేందుకు, తమ వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి దశలో తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

జిల్లాల వారీగా ఏఎస్‌డీ జాబితా, డిలీషన్ జాబితా, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అన్ని వివరాలను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్-2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో, నవంబర్ 26, 2026వ తేదీలోగా నోటీసుల జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 30, 2026వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉన్నందున, ఈ గడువులను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పానీయాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్, అవినీతిపై అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం మరియు వాణిజ్య శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు అవినీతి వల్ల కలిగే నష్టాల గురించి సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ.. యువత దేశానికి ముఖ్యమైన మానవ వనరు అని వారు విద్య, విజ్ఞానం, పరిశోధన, పరిశ్రమలు, పరిపాలన వంటి రంగాల్లో అభివృద్ధి సాధించాలి కానీ మత్తు పదార్థాలకు బానిసలైతే వారి ప్రతిభ, ఉత్పాదకత తగ్గి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నష్టం కలుగుతుంది అని అన్నారు. కావున విద్యార్థులు మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి అవినీతి అనేది అడ్డంకిగా మారిందని, విద్యార్థులు అందరూ అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడి అవినీతి చర్యలకు పాల్పడకుండా ఉండాలని, లంచం ఇవ్వడాన్ని తీసుకోవడాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని అన్నారు. తదుపరి ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం పోలీస్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకం వల్ల కేవలం ఒక వ్యక్తి శారీరక



ఆరోగ్యానికి కాకుండా మానసిక ఆరోగ్యానికి తద్వారా ఉద్యోగము కుటుంబ జీవితం, భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు విద్యార్థులు డ్రగ్స్ వాడినట్లయితే వారి జ్ఞాపకశక్తి ఏకాగ్రత తగ్గి నేర ప్రవృత్తి పెరుగుతుందని, డబ్బులు అవసరమైనప్పుడు దొంగతనాలు, నేరాలు చేయడానికి కూడా వెనకాడరని అన్నారు. దానికి ఉదాహరణ పోలీస్ స్టేషన్లో పెరుగుతున్న కేసులేని అని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతిని ఆర్థిక సమస్యలు, అప్పులు పెరుగుతాయని, సామాజిక వ్యవస్థ చిన్న భిన్నం అవుతుందని ఇది దేశ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున డిగ్రీ కళాశాల విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని, అటువంటి కార్యక్రమాలు కార్యకలాపాలు జరిగినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు అదేవిధంగా విద్యార్థులు అవినీతికి దూరంగా ఉండాలని, అవినీతిని ప్రశ్నించాలని సూచించారు ఈ సదస్సుకు సమన్వయకర్తగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి జి. రవికుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.సురేష్, ఇబ్రహీంపట్నం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సుమలత, అధ్యాపకులు డిఎస్ఆర్ కృష్ణ, సురేష్, డాక్టర్ సిహెచ్ రాకేష్ భవాని, డాక్టర్ డి.వి.రావు, డాక్టర్ నరసింగరావు, కృష్ణ, డాక్టర్ ఈ.శంకర్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో ప్రాణాలకు ముప్పు

ప్రజావాణిలో ఫిర్యాదు

నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) సంబర్ 2,తెలకపల్లి లో అచ్చంపేట రోడ్డు వైపు నిర్వహిస్తున్న ఓ రెండు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై సోమవారం ఆర్.ఎం.పి వెంకటరమణ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అదేవిధంగా ఫాస్ట్ ఫుడ్ ఆరుబయట నిర్వహిస్తూ కిచెన్ పొగ కాలుష్యం, దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించిన సర్పంచ్ ప్రమీల

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సోమవారం నాడు ప్రాథమిక పాఠశాలలో అల్పాహా పథకాన్ని సర్పంచ్ ప్రమీల సాయిలు ప్రారంభించారు

ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు ఉప సర్పంచ్ మహేందర్ పటేల్ మాట్లాడుతూ పల్లెల్లో కూలీ పనులు చేసుకునే తల్లులు పిల్లలకు అల్పాహారం ఇవ్వకపోవడం చేత అర్థాకలితో విద్య మీద శ్రద్ధ లేకపోవడం వల్ల చదువులో వెనుకబడడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యం కోసం ఆహారం అంతే ముఖ్యమని భావించి ఈ అల్పాహార పథకం మొదలు చేసామన్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకనాధం మాట్లాడుతూ 1వ రోజు దోష, చట్నీ సాంబార్,2వ రోజు మిల్లెట్ ఇడ్లీ, సాంబార్,3వ రోజు పూరీ,మిక్స్డ్ వెజ్ కర్రి 4వ రోజు బోండా, చట్నీ సాంబార్ 5వ రోజు ఇడ్లీ, చట్నీ సాంబార్ 6వ రోజు ఉక్మా, చట్నీ సాంబార్ ఇస్తామన్నారు.చదువులో రాణించాలంటే ప్రతి రోజు పిల్లలను బడికి తల్లిదండ్రులు తప్పకుండా



పంపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉపసర్పంచ్ మహేందర్ పటేల్ పంచాయతీ కార్యదర్శి యాదయ్య ప్రధానోపాధ్యాయులు లోకనాధం, ఉపాధ్యాయులు నరేష్, లక్ష్మీ బాయి, బాలమ్మ, విద్యార్థులు గ్రామస్తులుపాల్గొన్నారు

చౌటకూర్ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యకు కొత్త వెలుగులు!

- టీచ్ ఫర్ చేంజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ ప్రారంభం..

- 48 పాఠశాలల అభివృద్ధికి నటి మంచు లక్ష్మి కృషి

చౌటకూర్, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రముఖ సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి మరో ముందడుగు వేశారు. ఆమె చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న 'టీచ్ ఫర్ చేంజ్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 48 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునికంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను మంచు లక్ష్మి సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన ఆధునిక విద్యా సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ స్మార్ట్ క్లాస్‌రూమ్‌లో చిన్నారులను ఆకట్టుకునేలా గోడలపై రంగురంగుల చిత్రాలు, నేలపై ప్రత్యేక మ్యాటింగ్ ఏర్పాటు చేశారు. డిజిటల్ పద్ధతిలో బోధన సాగించేందుకు పెద్ద స్క్రీన్‌తో కూడిన స్మార్ట్ టీవీ, ప్రొజెక్టర్ వంటి సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. ఆడియో, వీడియో దృశ్య-శ్రవణ మాధ్యమాల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ఈ తరగతి గదిని తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ.. వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్ల భాషా నైపుణ్యాలు, ఫోనిక్స్, రీడింగ్ సామర్థ్యాలను పెంపొందించేందుకు టీచ్ ఫర్ చేంజ్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న ప్రతి బాలిక ఉన్నత శిఖరాలకు ఎదిగి, సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా రంగంలో రాణించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంత బడుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న 'టీచ్ ఫర్



చేంజ్ ట్రస్ట్' సేవలను స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యకు ప్రాధాన్యత కల్పించడం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల సుభాష్ బాబు, మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఎంఈఓ అనురాధ, సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నందికంటి రామచంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామా గౌడ్, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, చక్రపాణి, గోరేమియా, అశోక్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ ఎక్సయిస్ స్టేషన్‌లో ఏడు ద్విచక్ర
వాహనాల వేలంపాట



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, డీపీఈవో కుత్బుల్లాపూర్ సమక్షంలో బాలానగర్ ఎక్సయిస్ స్టేషన్ పరిధిలో వేలంపాట నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఎన్‌డీపీఎస్ చట్టం కింద వివిధ కేసుల్లో పట్టుబడిన ఏడు ద్విచక్ర వాహనాలకు నవంబర్ 4వ తేదీ ఉదయం 11 గంటలకు బాలానగర్ ఎక్సయిస్ స్టేషన్‌లో వేలంపాట నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిస్ ఇన్‌స్పెక్టర్, ఎన్‌హెచ్‌వో కె. రమణయ్య తెలిపారు.వేలంపాటలో పాల్గొనదలచిన వారు అదే రోజు వేలంపాట ప్రారంభానికి ముందుగానే నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సతీష్ రావు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కూకట్‌పల్లి న్యూస్: బీఆర్ఎస్ నాయకులు సతీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వేడుకలకు హాజరై సతీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రావు ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్, అనిల్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సతీష్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అధికారుల హాజరు..రెండు అర్జీలు స్వీకరణ

పాపన్నపేట, నవంబర్ 2, విజన్ ఆంధ్ర : పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. కుర్తివాడ లో మురుగు కాలువ సమస్య,కొత్త లింగాయిపల్లి లో పొలం పేరు మార్పు కై అ గ్రామాల నుండి రెండు అర్జీలు అధికారులకు అందాయి. ఎంపీవో శ్రీశైలం,హౌసింగ్,ఆర్‌అండ్ బి ఏఈ లు అరుణ్,రవి కుమార్,అటవీ, పశువైద్య శాఖ అధికారిణిలు శారద,సౌమ్య,ఎక్సైజ్,వ్యవసాయ శాఖ అధికారులు దేవరాజు,శ్రీనివాస రాజు,అంగన్వాడీ సూపర్ వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ మహా మార్చ్‌కు పెద్ద ఎత్తున్న పాల్గొన్న చిగురుమామిడి కాంగ్రెస్

- ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 2 : ఓట్ బచావో--దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం చేపట్టిన చలో ఢిల్లీ మహా మార్చ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం కొండాపూర్ సర్పంచ్ మార్క రాజు, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌కు మద్దతు ప్రకటించారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ఢిల్లీకి వెళ్లి మహా మార్చ్‌లో పాల్గొన్నామని తెలిపారు.మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడికి పరిరక్షించాలని కోరారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించారన్న కాంగ్రెస్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని, తొలగించిన పేర్లను తిరిగి చేర్చాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌ను ప్రస్తావించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కల్పించరాదని పేర్కొన్నారు.

వర్షపు నీటి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో ఉన్న సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద చేపడుతున్న వర్షపు నీటి కాలువ పునరుద్ధరణ పనులను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు వర్షపు నీటి కాలువ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.డివిజన్‌లోని పలు కాలనీల ప్రజల నుంచి అందుతున్న వినతులు, తమ దృష్టికి వస్తున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో అత్యవసర ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. నిత్యం సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల దృష్టికి వచ్చే ప్రతి చిన్న సమస్యను సైతం పరిష్కరించేందుకు కృషి చేస్తామని, కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి సమస్య రహిత, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నార్నె శ్రీనివాసరావు అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, మెరుగైన జీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇప్పించిన కార్మిక నాయకుడు రవి!

- విశిష్ట ఆసుపత్రిలో ఏడు నెలల వేతన బకాయిల చెల్లింపు
- 12 మంది కార్మికులకు రూ.4.19 లక్షల చెక్కుల పంపిణీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): కష్టపడి పనిచేసిన మహిళా కార్మికులకు రావాల్సిన వేతనాలు ఇప్పించడంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి చొరవ చూపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న విశిష్ట ఆసుపత్రిలో గత ఏడు నెలలుగా పనిచేసిన 12 మంది కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రూ.4 లక్షల 19 వేల వేతనాలను యాజమాన్యంతో మాట్లాడి చెక్కుల రూపంలో ఇప్పించారు. ఏడు నెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా కార్మికులు తమ సమస్యను కార్మిక నాయకుడు రవి దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారనే నమ్మకంతో ఆయన కార్యాలయానికి వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన రవి విశిష్ట ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించేలా కృషి చేశారు. ఈ క్రమంలో మొత్తం 12 మంది కార్మికులకు కలిపి రూ.4,19,000 విలువైన చెక్కులను అందజేశారు. వేతనాల వారీగా జితేంద్ర ప్రసాద్‌కు రూ.60 వేలు, వీరస్వామికి రూ.90 వేలు, సాకేత్‌కు రూ.13 వేలు, శ్రావ్యకు రూ.17 వేలు, సమతకు రూ.15 వేలు, మనుషకు రూ.8 వేలు, సుకన్యకు రూ.40 వేలు, నాగరాణికి రూ.55 వేలు, రేవతికి రూ.16 వేలు, జ్యోతికి రూ.18 వేలు, భాగ్యలక్ష్మికి రూ.17 వేలు, ఝాన్సీకి రూ.70 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ, తమ కష్టార్జితమైన వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో స్పందించి, యాజమాన్యంతో మాట్లాడి బకాయిలు ఇప్పించిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులకు

తక్షణ పరిష్కారం

-ఉప..కమిషనర్ చాముండేశ్వరి

కూకట్ పల్లి విజన్ ఆంధ్ర నవంబర్ 03: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి సేకరిస్తున్న ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తామని ఆల్విన్ కాలనీ ఉప..కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగానికి (టౌన్ ప్లానింగ్) సెక్షన్ కు 4, ఎలాక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 2 ఫిర్యాదులు స్వీకరించిన చాముండేశ్వరి ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

• ఓటరు నమోదు కార్యక్రమంలో నాయకులు చురుగ్గా పాల్గొనాలి:

•ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

•పట్టభద్రులంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారు: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 03: ఉమ్మడి చందానగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని సూచించారు.పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి చందానగర్ డివిజన్ ముఖ్య నాయకులతో ఓటరు నమోదు కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు.సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో డివిజన్‌లోని ముఖ్య నాయకులు అందరూ సమష్టిగా పనిచేసి ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. డివిజన్‌లో మూడు వేల నుంచి నాలుగు వేల వరకు పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించే లక్ష్యంతో ముందుకు



సాగాలని తెలిపారు.పట్టభద్రులంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఓటరుతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ..

- సేవే లక్ష్యంగా శ్రీ ధర్మశాస్త్ర అన్నప్రసాద సేవా సమితి!

-నాలుగేళ్లుగా నిరంతర అన్నదాన సేవ.. ప్రతిరోజూ సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం

-స్వాముల ఆరోగ్యమే ప్రాధాన్యం.. ప్రకృతి సిద్ధమైన ఇస్తరాకుల వినియోగానికి ప్రోత్సాహం

- సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న గురుస్వాములు, సభ్యులు

- అన్నదానం, నిత్యావసర సరుకులు, ఇస్తరాకుల విరాళాలకు దాతలు ముందుకు రావాలి

కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): అన్నదానం మహాదానం.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదనే సంకల్పంతో శ్రీ ధర్మశాస్త్ర అన్నప్రసాద సేవా సమితి విశేష సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బీరప్పనగర్‌లో ఉన్న బీరప్ప ఆలయ ప్రాంగణంలో గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ అయ్యప్ప స్వాముల ఆకలి తీరుస్తోంది.

శ్రీ ధర్మశాస్త్ర అన్నప్రసాద సేవా సమితి (రిజిస్ట్రేషన్ నం. 823/2024) ఆధ్వర్యంలో ప్రతిరోజూ సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాన్ని అందిస్తున్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయాన్ని కల్పిస్తూ సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. నాలుగేళ్లుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించడం సమితి సభ్యుల అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

కావడి కుటుంబం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..

కావడి చంద్రారెడ్డి, సమితి అధ్యక్షులు కావడి గోపాల్ రెడ్డి (గురుస్వామి), కావడి జైపాల్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సమితి ఉపాధ్యక్షులు తమరాపు కృష్ణతో పాటు ధనుంజయ్ గురుస్వామి, సప్పిడి కృష్ణ, సుధాకర్ రెడ్డి, వడ్ల నాగరాజు, నవీన్ కుమార్, కృష్ణారెడ్డి, క్రాంతి, సురేష్ స్వామి, తదితరులు సేవా కార్యక్రమాల్లో తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ సమితికి సహకరిస్తున్నారు. అందరి సమిష్టి కృషితో అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.


అన్నదాతల సహకారంతో నిరంతర అన్నదాన సేవ..

సోమవారం అన్నప్రసాద సేవకు అన్నదాతలుగా సత్తిబాబు స్వామి, శేఖర్ స్వామి, శంకర్ స్వామి ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించారు. భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు దాతలు చూపుతున్న ఔదార్యం అభినందనీయమని సమితి సభ్యులు పేర్కొంటున్నారు. అన్నదాతల సహకారం వల్లే ఇంత పెద్ద సంఖ్యలో స్వాములకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించడం సాధ్యమవుతోందని తెలిపారు.

స్వాముల ఆరోగ్యానికి ప్రాధాన్యం.. ప్రకృతి సిద్ధమైన ఇస్తరాకుల వినియోగానికి పిలుపు..

అన్నప్రసాద వితరణలో స్వాముల ఆరోగ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రకృతి సిద్ధంగా తయారుచేసిన ఇస్తరాకులను వినియోగించేందుకు సమితి ఆసక్తి చూపుతోంది. ప్లాస్టిక్, ఇతర కృత్రిమ పదార్థాలతో తయారైన ప్లేట్లకు బదులుగా సహజసిద్ధమైన ఇస్తరాకులను అందించే దాతలు ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతిరోజూ సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందిస్తున్న నేపథ్యంలో ఇస్తరాకుల సరఫరాకు దాతలు సహకరిస్తే స్వాములకు భోజనం అందించడంతో పాటు పర్యావరణహితమైన విధానాన్ని ప్రోత్సహించిన వారవుతారని



పేర్కొన్నారు. అన్నదానం, ఇస్తరాకుల విరాళం.. ఏ రూపంలో సహకరించినా అది స్వాముల సేవలో భాగస్వామ్యం కావడమేనని తెలిపారు.

దాతలు ముందుకు వస్తే మరింత మందికి అన్నప్రసాద సేవ..

అన్నదానం అనేది కేవలం ఆహారం అందించడం మాత్రమే కాదని, ఆకలితో ఉన్నవారికి ఆప్యాయతను పంచే పవిత్రమైన సేవ అని సమితి నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఈ మహత్తర కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగేందుకు భక్తులు, దాతలు, సేవాభిమానులు తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులు, ప్రకృతి సిద్ధమైన ఇస్తరాకులు లేదా ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ అన్నదాన యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.

ఒక్కరోజు అన్నదానానికి సహకరించినా వందలాది మంది అయ్యప్ప స్వాములకు భోజనం అందించే మహద్భాగ్యం కలుగుతుందని, ప్రతి దాత సహకారం మరింత మందికి అన్నప్రసాదం అందించేందుకు



నూతన ఎస్ఐ కిషోర్‌కు ఘన సన్మానం

శాలువాతో సత్కరించిన విజన్ ఆంధ్ర రిపోర్టర్ మహేష్ బాల్యమిత్రుడు రూబెన్

లింగాల గణపురం, అక్టోబర్ 2 (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల గణపురం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిషోర్‌ను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. విజన్ ఆంధ్ర రిపోర్టర్ రాజోజు మహేష్ బాల్యమిత్రుడు రూబెన్, ఎస్ఐ కిషోర్‌ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన ఎస్ఐ కిషోర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన చేసే సేవలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

- ఎంపీడీఓ మహబూబ్ అలీ

కుకునూరుపల్లి, నవంబర్ 2,విజన్ ఆంధ్ర : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీఓ మహబూబ్ అలీ అన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి వేదికగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం ప్రజావాణికి రెండు ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు.

ప్రజలకు మెరుగైన వెలుతురు.. మౌలిక వసతుల కల్పనే లక్ష్యం!

- గాజులరామారం మల్లారెడ్డి నగర్‌లో రూ.4.50 లక్షలతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు

- ప్రారంభించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. ఇందులో భాగంగా 125వ డివిజన్ పరిధిలోని గాజులరామారం మల్లారెడ్డి నగర్‌లో రూ. 4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో ప్రధాన కూడళ్లు, రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మెరుగైన వెలుతురు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తగ్గడంతో పాటు భద్రతకు కూడా తోడ్పడుతుందని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వై.పి. గిరి, ప్రధాన కార్యదర్శి సికిందర్ రావు, సలహాదారులు దయాకర్ రెడ్డి, ఏ.వి. రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, ఇతర నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి ట్రక్ పార్క్ స్థలం వేలన్నీ నిరసిస్తూ బి.ఆర్.ఎస్ నిరసన



కూకట్ పల్లి విజన్ ఆంధ్ర నవంబర్ 03: కూకట్ పల్లి గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 121 నుండి 157 వరకు ఉన్న 33 ఎకరాలు ఉన్న భూమిలోని మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రక్ పార్కును వేలం వేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, ప్లే గ్రౌండ్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. గత ప్రభుత్వంలో భూములను కాపాడుతే, రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత అన్ని అమ్మ కాలే జరుగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి కొరకు గతంలో గ్రామ పరిధిలోని పట్టా భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అందజేస్తే ఇప్పుడు అమ్మకాలు చేసి ఇక్కడ ఉండే 60 బస్తీలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వేలంవేసే విషయంలో పునరాలోచించి ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు.

ఖేలో ఇండియా పోటీలకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన

శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చెయ్యాలి

తెలంగాణ క్రీడా విధానం, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడల హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే దీర్ఘ కాలిక లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, ప్రపంచస్థాయి క్రీడా శిక్షణను తెలంగాణ యువ క్రీడాకారులకు అందించేందుకు ఈ పోటీలు ఒక గొప్ప అవకాశంగా మలుచుకోవడం ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భంగా సీఎం అన్నారు.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన అన్ని వనరులను ఖేలో ఇండియా పోటీలకు సైతం ఉపయోగించుకునేలా సమాంతరంగా ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్లు చెయ్యాలని సీఎం సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో క్రీడలు, క్రీడాభివృద్ధికి సంబంధించిన పెట్టుబడుల ఆకర్షణ కూడా ఒక భాగం అయినందున అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్ది ఖేలో ఇండియా పోటీల తర్వాత కూడా అవి గొప్ప క్రీడా వనరులుగా ఉపయోగపడేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో నాణ్యతా ప్రమాణాల లోపం లేకుండా పటిష్ట చర్యలు తీసుకునే విధంగా గ్రూప్-1 స్థాయి అధికారులకు ఏర్పాట్ల నుంచి క్రీడలు ముగిసే వరకు పర్యవేక్షణా బాధ్యతలు అప్పగించాలన్నారు. వివిధ జిల్లాల్లో జరగనున్న పోటీలకు సంబంధించి ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ఆయా చోట్ల స్థానికంగా పనిచేస్తున్న ట్రైనీ అధికారులు, గ్రూప్-1 అధికారులను నియమించాలన్నారు.

క్రీడాకారులకు ఆహారం, వసతి సౌకర్యాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి వారం ఏర్పాట్ల పురోగతిపై సమాచారమివ్వాలన్నారు.

కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడా పోటీల్లో జరిగిన పరిణామాలు నివృత్తి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ పాలనలో క్రీడలకు కొన్ని చోట్ల చేపట్టిన మౌలిక సదుపాయాల పనులు క్రీడా పోటీలు ముగిసిన కొన్నేళ్లలోనే విచ్ఛిన్నం అయ్యాయని గుర్తు చేశారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో క్రీడా పోటీల ప్రారంభ, ముగింపు వేడుకల్లో అనవసరమైన ఆడంబరాలకు తావు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. డిసెంబరు 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వేలాది మంది యువ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఏడు వేలకు పైగా యువ క్రీడాకారులతో పాటు సుమారు రెండు వేల మంది కోచింగ్ సిబ్బంది, అధికారులు రాష్ట్రానికి రానున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ సహా 6 నగరాల్లో 20 చోట్ల 27 రకాల క్రీడా పోటీలు, ఒక డెమో పోటీ నిర్వహించనున్నారు. తెలంగాణ కర్రసాము క్రీడను కూడా అతిథ్య రాష్ట్ర కోటాలో ఖేలో ఇండియా క్రీడల్లో చేర్చే విధంగా వెంటనే కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు సత్తా చాటే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లో ఖేలో ఇండియా శిబిరాల్లో క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. వివిధ క్రీడల పోటీల నిర్వహణ కోసం 20 వేదికల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (స్పోర్ట్స్) వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలా దేవి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద హైమస్ లైట్ల ను ఏర్పాటు చేయండి

బోథ్, నవంబర్ 2. విజన్ ఆంధ్ర : బోథ్ మండలంలోని పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద హైమాక్స్ లైట్లను, మరుగుదొడ్లను నిర్మించాలని సోమవారం ప్రజావాణిలో కౌట – బి. గ్రామానికి చెందిన శ్రీరామోజు రాజు ట్రైనీ కలెక్టర్ వంశీకృష్ణ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పొచ్చెర ఎక్స్ రోడ్ నిత్యం ప్రయాణికులతో ఎంతో రద్దీగా ఉండే ప్రాంతమని, అలాగే పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద రాత్రి సమయంలో వివిధ ప్రాంతాల నుంచి పనులను నిమిత్తం దిగే ప్రయాణికులు ఎటువంటి వెలుతురులు లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా అక్కడ మహిళలకు మరుగుదొడ్లను నిర్మించాలని తెలిపారు. దీంతో ట్రైనింగ్ కలెక్టర్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కరీంనగర్ జిల్లా సెక్టోరియల్ అధికారులు



జన్నారం, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అ క్కపెల్లి గూడ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కరీంనగర్ జిల్లా సెక్టోరియల్ అధికారుల బృందం సందర్శించారు.ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యధికంగా 486 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ఉండడం తో కరీంనగర్ జిల్లా సెక్టోరియల్ అధికారి అశోక్ రె డ్డి, జిసిడిఓ ఉమారాణి, మండల విద్యాధికారి జ యప్రద, వాసవి, అదేవిధంగా వివిధ సెక్టోరియల్ అధికారులు, వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యా యులు పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రధానో పాధ్యాయులు జాజల శ్రీనివాస్ ను శాలువలతో సన్మానించారు. అనంతరం పాఠశాలలో జరుగు తున్న విద్యాబోధన, విద్యార్థుల హాజరు, పరిశు భ్రత, మౌలిక వసతులను పరిశీలించి పాఠశాల పనితీరును ప్రశంసించి పాఠశాలను మరింత అభి వృద్ధి చెందేందుకు పలు సలహాలు, సూచనలు అం దజేశారు. ఒకేసారి జిల్లా అధికారులు, కాంప్లెక్స్ ప్రధానపాధ్యాయులు పాఠశాల ను సందర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి మండల విద్యాధి కారి బాణవత్ రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు విజయ కుమార్, ఉపాధ్యాయులు అంకం కరుణ, అజ్మీర రమేష్, కణాక మౌనిక, కొంత మం జుల, నెమలికొండ కృష్ణ, విద్యా వాలం టీర్లు, ఏఏ పీసీ చైర్మన్ రమా దేవి విద్యార్థులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

నల్గొండ కార్పొరేషన్‌లో కాసుల గోల



- చనిపోకముందే చంపేశారు !

- కారుణ్య ఉద్యోగం కోసం మరణాన్ని కూడా మార్చేసిన వైనం

- 5గురికి షోకాజ్, 4గురిపై క్రిమినల్ కేసు

నల్లగొండ ...

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ బర్త్ అండ్ డెత్ సెక్షన్ అడ్డాగా మారిందా? కాసులు పారేస్తే చాలు, ఏ తేదీతోనైనా, ఏ వార్డులోనైనా చనిపోయినట్లు సర్టిఫికెట్ రెడీ చేసి ఇచ్చే దందా యథేచ్ఛగా సాగుతోందా? అవుననే అంటోంది తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక సంచలన ఉదంతం. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసిన ఒక ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత సూర్యాపేటలో చనిపోతే, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలోని 10వ వార్డులో తన ఇంట్లోనే 8 నెలల ముందు చనిపోయినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆ పత్రంతో కుమారుడికి ప్రభుత్వ కారుణ్య ఉద్యోగం సంపాదించిన వ్యవహారం ఇప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ సీరియస్ గా స్పందించడం, బాధ్యులైన ఐదుగురు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం, మృతుడి భార్యతో సహా నలుగురిపై క్రిమినల్ కేసు నమోదుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కుంభకోణం బట్టబయలు అయింది.

అసలు కథ ఏమిటి? పూర్తి బ్యాక్ గ్రౌండ్:

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా పనిచేసిన చామకూరి వెంకటేశ్వర్లు (ఎంప్లాయీ కోడ్ 2903571, డిడిఓ కోడ్ 29050903004) 23 ఏళ్ల సర్వీస్ తర్వాత 31-05-2025 నాడు అధికారికంగా పదవీ విరమణ పొందారు. ఇందుకు సంబంధించిన ఐఎఫ్ఎంఎస్ (xఖీవీxా) పోర్టల్ లో ఆయన వర్కింగ్ స్టేటస్ ఎక్స్ పైర్డ్, డేట్ ఆఫ్ రిటైర్మెంట్ 31-05-2025 అని స్పష్టంగా నమోదై ఉంది. ఆయన చివరి 3 నెలల జీతం కూడా ప్రభుత్వ ఖజానా నుంచి డ్రా అయింది. రిటైర్మెంట్ తర్వాత ఆయన సూర్యాపేటలోని తన స్వగృహంలో ఉంటూ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో 17-11-2025న సూర్యాపేటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు సూర్యాపేటలోనే దశదిన కర్మ కార్డును (17-11-2025) ముద్రించి, భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టి నివాళులర్పించారు. ఈ ఫోటోలు, కార్డులు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఒక ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తేనే ఆయన కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం (జశీఎజుూంంఱశీఅ-ఖ్వ శూజూజూశీఱత్ఎవత్) కింద ఉద్యోగం వస్తుంది. రిటైర్మెంట్ అయిన తర్వాత చనిపోతే ఎలాంటి ఉద్యోగం రాదు, కేవలం పెన్షన్ బెనిఫిట్స్ మాత్రమే వస్తాయి. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, ఉద్యోగం పొందాలనే దురాశతో అడ్డదారి తొక్కాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే వెంకటేశ్వర్లు సర్వీసులో ఉండగానే, అనగా 28-05-2025న నల్లగొండ పట్టణంలోని 10వ వార్డులో తమ నివాసంలోనే చనిపోయినట్లు కట్టుకథ అల్లారు.

కార్పొరేషన్ లో ఎలా జరిగింది? సిస్టమ్ ను ఎలా మోసం చేశారు?

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ చాలా పకడ్బందీగా ఉండాలి. ఎవరైనా చనిపోతే, వార్డు ఆఫీసర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇంటి పంచనామా చేసి, స్థానికులను విచారించి, మృతికి సంబంధించిన ఆసుపత్రి రికార్డు లేదా డాక్టర్ సర్టిఫికేట్ ను పరిశీలించి, తహసీల్దార్ ద్వారా సిఫార్సు చేయాలి. ఆ తర్వాత శానిటరీ ఇన్స్పెక్టర్ పరిశీలించి, సీనియర్ అసిస్టెంట్, క్లర్క్, కంప్యూటర్ ఆపరేటర్ ల ద్వారా ఆన్ లైన్ లో నమోదు జరుగుతుంది.

కానీ ఈ కేసులో ఈ మొత్తం ప్రక్రియను తుంగలో తొక్కారు. బాధితుడు సిపాయి నాయక్ సేకరించిన ఆధారాల ప్రకారం, మృతుడి భార్య వసంత నల్లగొండలోని 10వ వార్డులో తమ ఇంట్లోనే భర్త చనిపోయినట్లు, అందుకు సాక్షులుగా ఇద్దరు వ్యక్తులను, మరో పోలీసు ఉద్యోగిని పెట్టుకుని,నకిలీ ఆధార్ కార్డును జతపరిచి కార్పొరేషన్ లో దరఖాస్తు చేసింది.ఈ దరఖాస్తును వార్డు ఆఫీసర్ జనార్ధన్ ఎలాంటి క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా,

పంచనామా లేకుండా సిఫార్సు చేశారు.ఆ తర్వాత శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి కూడా ఎలాంటి నిర్ధారణ చేసుకోకుండా గుడ్డిగా సంతకం పెట్టారు.సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్,సెక్షన్ క్లర్క్ శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ షమీ కూడా ఈ తప్పుడు ఫైల్ ను అడ్డుకోకుండా,క్షణాల్లో సర్టిఫికెట్ జారీ చేసేశారు.దీని వెనుక భారీగా నగదు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోంది.

ఫేక్ సర్టిఫికెట్ తో ఉద్యోగం ఎలా వచ్చింది?

నల్లగొండ కార్పొరేషన్ నుంచి 28-05-2025 తేదీతో వచ్చిన తప్పుడు డెత్ సర్టిఫికెట్ ఆధారంగా,కుటుంబ సభ్యులు నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే,తహశీల్దార్ కార్యాలయం జారీ చేసిన సర్టిఫికెట్ పైనే (జ/1511/2026) "ఇది కేవలం జాయింట్ సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్,బ్యాంక్ మేనేజర్ కి మాత్రమే,మరే అవసరానికి వర్తించదు"అని స్పష్టంగా రాసి ఉంది.అయినా దీన్నే ఉద్యోగం కోసం వాడారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా మృతుడి కుమారుడు చామకూరి రాజుకు దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆఫీస్ సబార్డినేట్ గా 26-10-2026న కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చారు.దామరచర్ల పిహెచ్సి అటెండెన్స్ రిజిస్టర్ లో కూడా రాజు పేరును అక్రమంగా చేర్చి, రిజిస్టర్ ను ట్యాంపరింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

కీలక ఆధారాలు-ఈ కేసును బట్టబయలు చేసిన సాక్ష్యాలు:

ఈ మొత్తం కుంభకోణాన్ని బంజారా సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపాయి నాయక్ పకడ్బందీ ఆధారాలతో బయటపెట్టారు.

xఖీవీxా పోర్టల్ పార్ట్: ఉద్యోగి పేరు,కోడ్,డిడిఓ శాలిగౌరారం అని నిర్ధారణ,xఖీవీxా పోర్టల్ పార్ట్-2: డేట్ ఆఫ్ రిటైర్మెంట్ 31-05-2025 అని,వర్కింగ్ స్టేటస్ ఎక్స్ పైర్డ్ అని స్పష్టమైన ప్రభుత్వ రికార్డు,నల్లగొండ కార్పొరేషన్ ఫేక్ డెత్ సర్టిఫికెట్: 28-05-2025న చనిపోయినట్లు తప్పుడు సర్టిఫికెట్,చనిపోయిన వ్యక్తికి 3 రోజులు జీతం ఎలా ఇస్తారు? ఇదే పెద్ద లొసుగు,

తహశీల్దార్ సర్టిఫికెట్ పై ఉన్న నిబంధన: ఇది ఉద్యోగానికి వర్తించదని రాసి ఉన్నా వాడటం.దామరచర్ల అటెండెన్స్ రిజిస్టర్ ట్యాంపరింగ్: రాజు పేరును అక్రమంగా చేర్చడం,కలెక్టర్ రిసీవ్డ్ కాపీ (30 రాజు 2026): కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆధారం.

అసలు మరణ కార్డు: సూర్యాపేటలో17-11-2025న జరిగిన దశదిన కర్మ కార్డు, ఫ్లెక్సీలు,బ్యానర్లు.

కమిషనర్ వంశీకృష్ణ సంచలన నిర్ణయం:

ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు."జనన,మరణ ధ్రువీకరణ పత్రాల సెక్షన్ లో కొద్దికాలంగా జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి,తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలేది లేదు"అని హెచ్చరించారు.ఇందులో భాగంగా వార్డు ఆఫీసర్ జనార్ధన్,శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్,సెక్షన్ క్లర్క్ శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ షమీలకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా,నకిలీ ఆధార్ కార్డును జతపరిచి,తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేసిన మృతుడి భార్య వసంతతో పాటు ఇందుకు సహకరించిన ఇద్దరు సాక్షులు, మరో పోలీసు ఉద్యోగితో సహా మొత్తం నలుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తీరు?

నల్లగొండలో ఒక్కటే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపాలిటీలు,కార్పొరేషన్లలో ఇదే తరహా దందా జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.కారుణ్య ఉద్యోగాల కోసం,ఆస్తి పంపకాల కోసం, ఇన్సూరెన్స్ క్లెయిమ్ ల కోసం తేదీలు మార్చి సర్టిఫికెట్లు పొందడం,సర్వసాధారణమైపోయింది.ఈ కేసును ఒక ఉదాహరణగా తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలలో గత 3 ఏళ్లలో జారీ అయిన డెత్ సర్టిఫికెట్లను ఆడిట్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రస్తుతం ఈ వ్యవహారంపై కలెక్టర్,ఎస్పీ, డిపిహెచ్ఓ,ఏసిబి విచారణ జరపాలని,అనలు మరణ రిజిస్టర్లు,ఆసుపత్రి రికార్డులు, ఐఎఫ్ఎంఎస్ జీతాల బిల్లులు స్వాధీనం చేసుకుని లోతుగా విచారణ జరిపితేనే నిజాలు బయటకు వస్తాయని,ఒకవేళ ఆరోపణలు నిజమైతే అక్రమ ఉద్యోగాన్ని రద్దు చేసి, నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బంజారా సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపాయి నాయక్ డిమాండ్ చేశారు.

రైతు గర్జన పేరుతో కేటీఆర్ రాజకీయ డ్రామా

కాంగ్రెస్ నాయకుల విమర్శ

బోథ్. నవంబర్ 2. విజన్ ఆంధ్ర : ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమం రైతు గర్జన కాదని, రైతుల పేరుతో కేటీఆర్ నిర్వహించిన ఒక రాజకీయ ఈవెంట్ షో మాత్రమేనని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, పసుల చంటి లు విమర్శించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, చనాక--కొరాట బ్యారేజ్ నిర్మాణంలో అవినీతి జరిగినట్లు ఆయన సొంత సోదరి కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెబుతారని ఆశిస్తే కేటీఆర్ వాటిని పక్కనపెట్టి పసలేని రాజకీయ విమర్శలు చేశారని అన్నారు. తొలుత రూ.350 కోట్లుగా అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.1,800 కోట్లకు చేరినా, ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా సాగునీరు అందించలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్--నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్, డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తామని గతంలో హామీలు ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కనీసం ఒక్క ఎకరం భూమిని కూడా సేకరించలేకపోయిందని బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఇండస్ట్రియల్ కారిడార్ వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటను, ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని బడే బై చోటే బాయ్ అనడం వింతగా ఉందని కెసిఆర్ హయాంలో కేంద్ర ప్రభుత్వం తో ఘర్షణ దిగి రాష్ట్రానికి అన్యాయం చేశారని కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను బీజేపీ సిద్ధాంతాలను వ్యతిరేకంగా రాజకీయ పోరాటాలు చేస్తూనే, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అభివృద్ధి పనులకు



నిధులు సాధించడం ముఖ్యమంత్రి పరిపాలనా దక్షతకు నిదర్శనమని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని, బోర్లలో నీరు ఉన్న రైతులు వ్యవసాయం చేసుకోవచ్చని, ప్రాజెక్టుల కింద సాగునీటిని వినియోగించుకునే రైతులు డిసెంబర్ 31లోపు మూడో తడి అందేలా పంటల ప్రణాళిక చేసుకోవాలని మాత్రమే సూచించారని బాలూరి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలనే ఉద్దేశంతో కేటీఆర్ గారు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సొంత సోదరి కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని కేటీఆర్ ఇతరులపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ, కేటీఆర్ గారు ఆదిలాబాద్‌కు రైతుల సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయంగా తమ పార్టీ నాయకులను ప్రోత్సహించడానికి, తమ బలాన్ని ప్రదర్శించడానికి వచ్చినట్లు ఉందని విమర్శించారు.కేసీఆర్ పదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆదిలాబాద్ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కడెం ప్రాజెక్టును కాపాడలేకపోవడంతో పాటు కుప్టి, చిక్మన్ వంటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. జిల్లాకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టుల కంటే కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాజకీయ ప్రచారానికే బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా లేదని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, రైతు బీమా పథకం ద్వారా అర్హులైన రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.

కేసీఆర్, కేటీఆర్ హయాంలో ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని, సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల ప్రాంతాలకే అభివృద్ధిని పరిమితం చేశారని ఆరోపించారు. యూరియా సరఫరా, యాప్ విధానం విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదని అన్నారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడకుండా ఇంటి నుంచే పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉందని, దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ వాతావరణ పరిస్థితుల కారణంగా పంటలపై ప్రభావం పడుతోందని, తెలంగాణలో మాత్రమే కరువు పరిస్థితులు ఉన్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయడం సరికాదని పసుల చంటి అన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో కరువు మండలాల ప్రకటనతో పాటు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి కేంద్ర ప్రభుత్వం బిజెపి పై పోరాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే గత పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో, చనాక--కొరాట బ్యారేజ్ ద్వారా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఎందుకు అందించలేకపోయారో కేటీఆర్ గారు ప్రజలకు వివరించాలని ఇరువురు నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారం చూపించడమే నిజమైన రైతు గర్జన తప్ప, ప్రజలతో చప్పట్లు కొట్టించుకోవడం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కీజర్ పాష, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, గోనెల స్వామి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుగత్, పట్టణంలోని వార్డు ప్రెసిడెంట్లు సంతోష్, ఫహీం, టౌన్ కాంగ్రెస్ సెక్రెటరీ ఆదిల్, రాజా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెల్లంపల్లి కాంగ్రెస్ నేతల భేటీ

– నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ

బెల్లంపల్లి నవంబ్వర్ 2 విజన్ ఆంధ్ర : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఢిల్లీలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో చర్చించినట్లు నాయకులు తెలిపారు.

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఏఐసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు.

ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



బాలయ్య నగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు..

- మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

- రూ.47.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

- కమ్యూనిటీ హాల్, బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ ఘాట్ల నిర్మాణానికి హామీ

కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): బాలయ్య నగర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పష్టం చేశారు. 125వ గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో ఆదివారం సాయంత్రం రూ.47.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జై బీఆర్ఎస్, జైజై వివేకన్న నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు అధికంగా నివసించే బాలయ్య నగర్ బస్తీ అభివృద్ధి కోసం వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన కృషి, త్యాగాలు మరువలేనివని కొనియాడారు. గత పన్నెండేళ్లుగా బాలయ్య నగర్‌లో కోట్లాది రూపాయల నిధులతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు



తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బాలయ్య నగర్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ ఘాట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో, బస్తీ అభివృద్ధిలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ. నాగేష్, ఉపాధ్యక్షులు సి.ఎస్.ఐ., ప్రధాన కార్యదర్శి ఈ. పార్వతి శ్యాంసుందర్, గంగయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్ తదితర నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

కన్నాల బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో బహిరంగ వేలం

బెల్లంపల్లి నవంబర్ విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామంలో కొలువైన శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. శ్రీ కాల్వ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి జి.బాపురెడ్డి పర్యవేక్షణలో, బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్త ఆధ్వర్యంలో వేలం ప్రక్రియ చేపట్టారు.

భక్తుల సౌకర్యార్థం కొబ్బరికాయలు, పూజా సామగ్రి, అభిషేక సామగ్రి విక్రయించుకునే లైసెన్స్ హక్కుల కోసం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ వేలంలో అత్యధికంగా రూ. 11 వేల పాట నమోదైంది. ఈ హక్కులు 2026 నవంబర్ 10 నుంచి 2027 మార్చి 31 వరకు వర్తించనున్నాయి. మహాశివరాత్రి జాతర సందర్భంగా మార్చి 4 నుంచి 8 వరకు ఐదు రోజుల పాటు ఈ విక్రయ హక్కులకు మినహాయింపు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి.

సహాయ వ్యయసాయ సంచాలకులు గోపి

జన్నారం, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) : మండల రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ఎరువులు అందించాలని జిల్లా సహాయ వ్యవసా య సంచాలకులు గోపి సూచించారు. సోమవారం రోజున ఆయన జన్నారం మండల వ్యవసాయ అధికారి వీరన్నతో కలసి మండలంలోని కలమడు గు, జన్నారం,పోనకల్ గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. ఎరువుల నిల్వ లు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల రికార్డులు, బిల్ బు క్స్, ఈ-పాస్ యంత్రంలో నమో దైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రతిరోజూ స్టాక్ రిజిస్టర్లను అప్‌డేట్ చేయాలని, దుకాణాల్లో స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని, ఈ-పాస్ యంత్రంలో నమోదైన నిల్వలకు, వాస్తవ నిల్వలకు ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని, ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీల ర్లకు సూచించారు.ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావులేకుండా, రైతుల ప్రయోజనాలను కాపా డేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం పర్య వేక్షణ చేపడుతుందని ఆయన తెలిపారు.

ముధోల్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



ముధోల్ :నవంబర్ 02:విజన్ ఆంధ్ర ముధోల్: ముధోల్ నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గానికి అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినందుకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన బాసర, తానూర్, ముధోల్, లోకేశ్వరం, నర్సాపూర్ (జి) మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించిన మేరకు తానూర్ మండలంలోని కొన్ని గ్రామాలతో పాటు ఇతర మండలాల్లోని గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యను ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.పంజాబ్‌కు చెందిన వ్యక్తులు భూములు కొనుగోలు చేసిన కొన్ని సర్వే నంబర్లలో ఒక ఎకరం కొనుగోలు చేసినప్పటికీ, అదే సర్వే నంబర్‌లోని మిగిలిన భూముల రిజిస్ట్రేషన్లపై కూడా నిషేధం విధించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నిషేధాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్య పరిష్కారం కోసం గ్రామసభలు నిర్వహించాలని కోరారు. గతంలో మంత్రులు ఇచ్చిన సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రస్తుతం గ్రామసభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

బాధితులకు చట్టపరంగా న్యాయం అందించాలి: ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్, నవంబర్ 2: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫి ర్యాదుదారులతో మాట్లాడి వారి నమన్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకూడదని సూచించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

మండలం ఉంది.. అభివృద్ధి ఏది?

- మల్లంపల్లికి గెజిట్ వచ్చి రెండేళ్లు.. ఇంకా అందని మౌలిక సదుపాయాలు!

- ఆసుపత్రి లేదు.. 108 లేదు.. పోలీస్ స్టేషన్ లేదు.. బస్టాండ్ లేదు!

- ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల గళం.. కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్

మల్లంపల్లి నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): మల్లంపల్లిమండలం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా మల్లంపల్లిలో అభివృద్ధి మాత్రం అడుగు ముందుకు పడటం లేదని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. మండలం ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మల్లంపల్లి మండల ఏర్పాటుకు సంబంధించిన ప్రాథమిక గెజిట్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదలై మూడేళ్లు, తుది గెజిట్ విడుదలై రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు పూర్తిస్థాయి మండల సౌకర్యాలు అందుబాటులోకి రాకపోవడం విచారకరమన్నారు. మండలం ఏర్పడితే ప్రజల కష్టాలు తీరుతాయని ఆశించిన ప్రజలకు నిరీక్షణే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మండలంలో ఆసుపత్రి లేదు.. అత్యవసర సమయంలో ఆదుకునే 108 అంబులెన్స్ లేదు.. శాంతిభద్రతల కోసం పోలీస్ స్టేషన్ లేదు.. ప్రయాణికుల కోసం బస్టాండ్ లేదు. మరి మల్లంపల్లిని మండలంగా ప్రకటించి ప్రజలకు కల్పించిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాల భవనాల నిర్మాణానికే అభివృద్ధిని పరిమితం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.



అభివృద్ధి పేరుతో ప్రకటనలు చేయడం, హామీలు ఇవ్వడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు. మాటల్లో అభివృద్ధి.. ప్రకటనల్లో హామీలు.. క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలే దర్శనమిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రజావాణి కార్యక్రమాల్లో ప్రజలు సమర్పించిన వినతులకు కూడా పరిష్కారం లభించకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.

మరోవైపు మండలంలోని రైతులు కరువు పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి మల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు తగిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

మండలం ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే అసలైన అభివృద్ధి అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పాలకులు ప్రకటనలు పక్కనపెట్టి ఆసుపత్రి, 108 అంబులెన్స్, పోలీస్ స్టేషన్, బస్టాండ్‌తో పాటు పెండింగ్ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు మొర్రి రాజు, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘ నాయకులు మెరుగు రాజు, మూడెడ్ల నవీన్, మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 4వతేదిన స్వాధీనం చేసుకున్న

అక్రమ ఇసుక వేలం పాట

హుస్నాబాద్ తహసీల్దార్ లక్ష్మారెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆరపల్లి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న దాదాపు ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను ఇటీవల స్థానిక ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినారు. ఈ నేపథ్యంలో ఇట్టి అక్రమ ఇసుకను ఈనెల 4వ తేదీ గురువారం రోజున వేలంపాట నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ తహసిల్దార్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎనిమిది ట్రాక్టర్ల అక్రమ ఇసుక క్యూబిక్ మీటర్ ధర 550 రూపాయల చొప్పున వేలం పాట ఉంటుందని ఎవరైనా ఎక్కువ వేలంపాట పాడి పాల్గొనవచ్చని తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన వినతులపై చర్యలు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆర్డీవో కార్యాలయానికి ఐదు వినతులు,ఎంపీడీవో కార్యాలయానికి మూడు వినతులు వచ్చినట్లు తహసిల్దార్ లక్ష్మారెడ్డి ఎంపీడీవో సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన పిటిషన్లను సంబంధిత విభాగాలకు పంపించడం జరిగిందని సత్వరమే చర్యలు తీసుకొని అధికారులు సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతంపై

నేతల చర్చ

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో యూత్ నాయకుల భేటీ

మేడ్చల్,నవంబర్ 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఢిల్లీలో నిర్వహించిన 'వోట్ చోరీ' నిరసన కార్యక్రమం అనంతరం తెలంగాణ భవన్‌లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లను యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సంస్థాగత అభివృద్ధి, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధికి యువజన కాంగ్రెస్ పాత్ర, నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంపై కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ నెల 6న రాంటెక్‌లో ధమ్మ సందేశం

బుద్ధుని జీవిత చరిత్రపై మరాఠీ భాషలో ప్రవచనం

ముధోల్, నవంబర్ 2: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా :ముధోల్ మండలంలోని రాంటెక్ గ్రామంలో ఈ నెల 6న వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్రకు చెందిన పూజ్య బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో హాజరుకానున్నారు.గత మూడు నెలలుగా గ్రామంలోని బౌద్ధులు వర్షావాస్ కార్యక్రమంలో భాగంగా బుద్ధుని బోధనలు, గ్రంథాలను పఠిస్తూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో విక్రమ్ శీల బుద్ధ విహార్ సమీపంలో వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర, బోధనలు, సిద్ధాంతాలపై మరాఠీ భాషలో ప్రవచనం చేయనున్నారు. అనంతరం హాజరయ్యే బౌద్ధులకు విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముధోల్



మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి బౌద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై బుద్ధుని బోధనలను వినాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ గోడపత్రికలను పంపిణీ చేసి ఆహ్వానిస్తున్నారు.

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

జన్నారం, నవంబర్ 02 (విజన్ ఆంధ్ర) : తెలంగా ణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మానవతా దృక్ప థంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని ప్రభుత్వ అధికారులు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం ప్రవాసి ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా... వరంగల్ చింతల్ కు చెందిన సయ్యద్ ముస్తఫా సౌదీ అరేబియాలో గత కొద్ది రోజుల క్రితం మరణించారు. ఉపాధి నిమి త్తం సౌదీకి వెళ్లిన ముస్తఫా అక్కడే మరణించడం తో ఆయన భార్య, ఒక్క కుమార్తె అనాథలుగా మి గిలారు.తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ దేశాల్లో మర ణించిన వారి కుటుంబాలకు అమలు చేస్తున్న రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా పథకం కింద పరిహారం అందించాలని కోరుతూ టీజీడబ్ల్యూడబ్ల్యూసి ఆ ధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను హైదరా బాద్‌లోని ప్రజావాణి కేంద్రానికి తీసుకెళ్లారు .బా ధితురాలు అలియా ఫాతిమా, ఆమె కుమార్తె అమీరా ఫాతిమాలకు రూ.5 లక్షల మృతధనం ఇవ్వాలని ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి కృతజ్ఞతలు తెలిపారు.గల్ఫ్ కార్మికుల పరిరక్షణకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తోందని భావించిన ప్రభుత్వ అధికారులు తెలంగాణ ప్రజా



భవన్‌లో ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి, ఎన్నారై సెల్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డిలు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, కన్వీనర్ సంద సుదర్శన్‌లను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లైజన్ ఆఫీసర్ తనీష్ మునుగోటి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, జయశ్రీ గూడూరి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు

జర్నలిస్ట్ ల నిరసన..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 2(విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట

మండల పరిషత్ సమావేశానికి జర్నలిస్ట్ లకు ప్రవేశం లేదన్న, డీపీ ఓ,ఎంపిడిఓ వైఖరినీ ఖండించిన జర్నలిస్టులు..

ఎంపీడీవో వ్యాఖ్యలపై జర్నలిస్టుల ఆగ్రహం!

కార్యాలయం ఎదుట బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన.. మీడియాపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయులనే అడ్డుకుంటే.. ప్రజల గొంతుకను అధికారుల దృష్టికి తీసుకెళ్లేది ఎవరు?

మీడియా హక్కులను గౌరవించాలి.. అధికారుల అహంకార ధోరణికి స్వస్తి పలకాలి!





కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి

రామకృష్ణాపూర్,నవంబర్ 2 (విజన్ ఆంధ్ర) : ఈ నెల 10 న తలపెట్టే మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని సీపీఐ పార్టీ నాయకులు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,వట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం నుంచి కరువు మండలాల పర్యటనలో భాగంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. కరువు మండలాల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య,సత్యనారాయణ,కౌన్సిలర్లు సాంబయ్య,ముని పాల్గొన్నారు.